
తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ తదితరులు


బీఆర్ఎస్ బంజారాహిల్స్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన పార్టీ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి


బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందన సమర్పణ చేస్తున్న ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర


వర్షాకాల అత్యవసర బృందాల టెండర్లపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌తో మాట్లాడిన ఎమ్మెల్సీ కవితను పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు చెబుతున్న బల్దియా కాంట్రాక్టర్లు
● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు


ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో జెండా ఎగురవేసిన డైరెక్టర్ రమణకుమార్‌తో జేఏసీ నాయకులు

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/బేగంపేట/బోరబండ/ఎర్రగడ్డ/ఖైరతాబాద్/పంజాగుట్ట/నిమ్స్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ తదితరులు నివాళులర్పించారు. బంజారాహిల్స్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, బంజారాహిల్స్ పోలీస్‌ స్టేషన్‌లో ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన వేడుకల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కాని నర్సింహులు, ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకుడు నర్సింహ పాల్గొన్నారు. కాగా, హుస్సేన్‌సాగర్, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్ మార్గం, సచివాలయం, ప్రముఖ పర్యాటక ప్రాంతాలను విద్యుత్ వెలుగులతో అందంగా అలంకరించారు. మిస్ వరల్డ్ పోటీల కోసం చేసిన అలంకరణను అలాగే ఉంచారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి రసూల్‌పుర చౌరస్తా వరకు సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.


సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న టీజీపీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి
● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి


బాలానగర్ పీహెచ్‌సీలో బాలింత మృతికి గల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వైద్యుల నిర్లక్ష్యంతోనే తల్లి, అప్పుడే పుట్టిన బిడ్డ మృతి చెందారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బాలానగర్ పీహెచ్‌సీని సోమవారం ఎమ్మెల్యే సందర్శించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో వైద్యులు లేకపోవడం, నర్సులు ఆపరేషన్ చేయడంతో వైద్యం వికటించి తల్లి, బిడ్డ మృతి చెందారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులలో నెలకు 90వరకు ప్రసవాలు చేసే వారని, వారికి కేసీఆర్ కిట్ అందించేవారమని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కరువయ్యాయని ఎమ్మెమల్యే ఆరోపించారు. కేపీహెచ్‌బీలో రూ.36 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి టెండర్ల ప్రక్రియ ముగిసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అనంతరం ఆసుపత్రి సంఘటనపై డీఎంహెచ్‌వో ఉమాగౌరికి వివరించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఎన్‌టీఆర్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కాని నర్సింహులు, ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకుడు నర్సింహ తదితరులు


మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న సీఐ ప్రభాకర్, సిబ్బంది


శ్రీ సాయి సరస్వతి హైస్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన స్కూల్ చైర్మన్ భవానీశంకర్, శిరీష


యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఉపాధ్యాయులు


స్వామి రామానంద స్మారక సంస్థలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ వాణిదేవి, శేఖర్, మారం రాజు


బేగంపేటలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ టి. మహేశ్వరి


సనత్‌నగర్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మి


బేగంపేటలోని శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లో జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ తదితరులు


మాన్‌సూన్ డ్రైవ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్

వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై దృష్టి సారించాలి

బంజారాహిల్స్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ మాన్‌సూన్ డ్రైవ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్‌సూన్ సిబ్బంది ప్రజలకు చేరువలో ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


ఎస్పీఆర్ హిల్స్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి


బోరబండ బస్టాప్ వద్ద తెలంగాణ తల్లికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎం.డి.గౌస్, వి.అరుణ్ కుమార్, నరసింహ, సాజిద్ తదితరులు


విద్యుత్ సౌధలో నిర్వహించిన వేడుకల్లో ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వజీర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రవి, కె.శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్, దానయ్య, రమేష్, నర్సింగ్

ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బోరబండ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు జూన్ 10లోపు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాలుర కళాశాల ప్రిన్సిపాల్ గోపిశెట్టి రమణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లిష్, సాంఘిక శాస్త్రం, గణితం, వృక్షశాస్త్రం, జీవశాస్త్రం, భౌతిక-రసాయన శాస్త్రాలు, గణితం జూనియర్ లెక్చరర్, పీఈటీ (వ్యాయామ), స్కావెంజర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. వివరాల కోసం 7330908473, 9618249353లో సంప్రదించాలని ఆమె సూచించారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య రూపకాలు

మాదాపూర్, మే 2 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సోమవారం పేరిణి, భరతనాట్యం, ఒడిసి, కథక్, సంబల్పూరి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. పేరిణి సంతోష్‌గారి శిష్య బృందం పుష్పాంజలి, బ్రహ్మ గద్యం, దేవి క్షైవారం, శమన్మహారాజా, దేవిస్తుతి, శబ్దపల్లవి అంశాలను ప్రదర్శించారు. అస్మిత కాలే గారి శిష్య బృందంచే భరతనాట్య ప్రదర్శనలో విజ్ఞ రాజాం భజే, శివశంకర, చంద్రచూడ, శివతాండవం, భాగ్యదాలక్ష్మి అంశాలను ప్రదర్శించారు. అర్చన మిశ్ర గారి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో నృత్య సంగీత్, మధురాష్టకం, సర్గం అంశాలను ప్రదర్శించారు. సుస్మిత మిశ్ర శిష్య బృందం హంసధ్వని పల్లవి, మాతంగి ధ్యానం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సుచిస్మితా బృందం సంబల్పూరి జానపద నృత్యంతో అలరించారు.


ప్రదర్శన చేస్తున్న కళాకారులు


గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోసిన్ ఖురేషి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ కుమార్, మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ మహ్మద్ సర్దార్, సురేఖ, పి.ఆకాష్, గణేశ్ యాదవ్ తదితరులు

ఇంటి ఎదుట పార్కు చేసిన బైక్ చోరీ

బేగంపేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్క్ చేసిన బైక్ చోరీకి గురైంది. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాతాచారీకాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లోని తాతాచారీకాలనీలో నివాసం ఉంటున్న బి. శివకుమార్ ప్రైవేట్ ఉద్యోగి. గత నెల 23వ తేదీ రాత్రి తన బైక్‌ను ఇంటి వద్ద పార్క్ చేశాడు. 24వ తేదీ ఉదయం చూడగా బైక్ కనబడలేదు. జూన్ 1వ తేదీన బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లిన బాలిక అదృశ్యం

బేగంపేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లిన బాలిక అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలానగర్ రాజుకాలనీలో నివసిస్తున్న ప్రఫుల్ గిరి కుమార్తె వైష్ణవి (18) ప్రతి రోజూ కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తుంది. ఈనెల 31వ తేదీన కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లి తిరిగి రాలేదు. ఈనెల 1వ తేదీన సనత్‌నగర్ పోలీసులకు ప్రఫుల్ గిరి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


వెంగళరావునగర్ కాలనీలో జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, జైళ్ల శాఖ మాజీ సూపరింటెండెంట్ ఎం.రంగారావు, ఆర్టీసీ విశ్రాంత చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎస్.రామమూర్తి, సారంగారావు, ప్రొఫెసర్ టీవీరెడ్డి తదితరులు

ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో పాల్గొన్న తలసాని



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్


హాజరైన ప్రజలు

సికింద్రాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సనత్‌నగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. నాడు తెలంగాణలో చేసిన అభివృద్ధి, రైతులకు మద్దతుగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకుడు తలసాని సాయికిరణ్‌యాదవ్, ఉదయ్‌నరసింహారెడ్డి, సతీష్ పులిపాక, కత్తుల వినోద్, హర్ష, సాయికృష్ణ, కల్వకుంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నిమ్స్‌లో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతివీర్, అడిషనల్ సూపరింటెండెంట్లు డాక్టర్ లక్ష్మీభాస్కర్, మార్త రమేష్ పాల్గొన్నారు.


బేగంపేటలో సైకిల్ ర్యాలీ నిర్వహించిన సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, విశాల్ సుధాం తదితరులు


ఖైరతాబాద్ గణపతి వద్ద పతాకావిష్కరణ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

హైటెక్ సిటీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జయంత్‌గౌడ్ హత్య కేసులో ప్రధాన నిందితుడిని మాదాపూర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ శివపురికాలనీకి చెందిన జయంత్‌గౌడ్ తల్లి లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా కొందరు మిత్రులతో కలిసి 31వ తేదీ అర్ధరాత్రి మాదాపూర్‌లోని యశోద ఆస్పత్రి వెనకాల నిర్మానుష్య ప్రాంతంలో విందు చేసుకుంటున్నారు. అక్కడికి ఎర్రగడ్డకు చెందిన ఈశ్వర్‌సింగ్, మరో ఇద్దరు యువకులు స్కూటీపై వెళ్లారు. ఈశ్వర్‌సింగ్ మద్యం బాటిల్ ఇవ్వాలని జయంత్‌గౌడ్‌ను అడిగాడు. అందుకు జయంత్‌గౌడ్ నిరాకరించాడు. దాంతో ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో ఈశ్వర్ సింగ్ కత్తితో జయంత్ ఎడమ వైపు నడుం వద్ద పొడిచి పారిపోయాడు. రక్తపు మడుగులో ఉన్న జయంత్‌ను మిత్రులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే జయంత్‌గౌడ్ మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో ఈశ్వర్‌సింగ్‌తో పాటు ఇద్దరు మైనర్లు ఉన్నారని పోలీసులు తెలిపారు.


సాయిమాధవ్(ఫైల్)

రోడ్డుప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

హైటెక్ సిటీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని అమలాపురానికి చెందిన చింతలపూడి సాయిమాధవ్ గచ్చిబౌలిలో నివసిస్తున్నాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం 6.30గంటల ప్రాంతంలో సుజుకీ యాక్సెస్(టీజీ 08క్ష2288)పై గచ్చిబౌలి నుంచి కేపీహెచ్‌బీ వైపు వెళ్తున్నాడు. శిల్పారామం వద్ద బైక్ అదుపు తప్పడంతో సాయిమాధవ్ కిందపడ్డాడు. అక్కడ ఉన్న డివైడర్ సాయిమాధవ్ తలకు తగిలింది. తీవ్ర గాయం కావడంతో కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సాయిమాధవ్ మృతిచెందినట్టు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

ఉద్యమాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర అవతరణ

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎన్నో త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరగాలని సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం సీతాఫల్‌మండిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద పూజలు చేసిన నమస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాము కీలకపాత్రను నిర్వహించమన్నారు. ఉద్యమకారులను తాము గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది్శైలజ, సునీత, లక్ష్మీప్రసన్న, యువనేత రామేశ్వర్‌గౌడ్, నాయకులు సుంకు రామచందర్, బెజ్జంకి రాజేష్, మల్లారి అనిల్‌కుమార్, నవీన్, మేడిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వారాసిగూడ చౌరస్తాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది్శైలజ, మాజీ కార్పొరేటర్ కందినారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

● జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్

సికింద్రాబాద్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ అన్నారు. సోమవారం జరిగిన కన్జర్వేటివ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా ఉన్న అన్ని సర్కిళ్ల పరిధిలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, చెత్తచెదారాన్ని తొలగించడానికి నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని పేర్కొన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లు, పలు జంక్షన్ల వద్ద ఫౌంటెయిన్ల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. కంటోన్మెంట్ జాయింట్ సీఈఓ పల్లవి, ఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు, సంపత్‌కుమార్, వాటర్ బోర్డు జీఎం ప్రభు, సూపరింటెంటెండ్ ఇంజినీర్ ఆశాలత, సిటీ ప్లానర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న జంపన

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

సికింద్రాబాద్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): మడ్‌ఫోర్టు ప్రభుత్వ పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా జరిగింది. ప్రత్యేక పూజలు, హోమం, అన్నదానం, అమ్మవారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, లోకేష్, బలరాం, మహేందర్, బాలాజీ, హరి, నరేందర్, కరుణాకర్, వంశీ, వినయ్, ప్రణయ్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యవర్గసభ్యుడిగా చేపూరి

బౌద్ధనగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గసభ్యుడిగా సీతాఫల్‌మండి శ్రీనివాస్‌నగర్‌కాలనీకి చెందిన చేపూరి వెంకటేశ్వరరావు నియామితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు చేపూరికి అందజేశారు. ఈ సందర్భంగా చేపూరి మాట్లాడుతూ ప్రసుత్తం సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఉన్న తాను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం కావడం సంతోషకరంగా ఉందన్నారు. మున్నూరుకాపు కులస్తుల హక్కుల సాధన కోసం సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు.



చేపూరి వెంకటేశ్వరరావుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న పిల్లి శ్రీనివాసరావు

భజన సమాజ నూతన అధ్యక్షుడి నియామకం

రాంగోపాల్‌పేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : శ్రీకన్యకాపరమేశ్వరి భజన సమాజం నూతన అధ్యక్షునిగా యామ ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ ఆవులమందలో కార్యవర్గ సమావేశం సమాజం చైర్మన్ చందా బాలేందర్ ఆధ్వర్యంలో సోమవారం కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో జరిగింది. నూతన అధ్యక్షుడిగా యామ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల్ల సత్యం, కోశాధికారిగా మొగడంపల్లి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా గంప వినోభా, కార్యవర్గ సభ్యులుగా మాలే శ్యాంసుందర్, తొడుపునూరి దిలీప్, మొలుగు లక్ష్మణ్, కానగొట్టు గురువయ్య, గంగవరపు కిరణ్, వీరేష్, శ్రీనివాస్, కమటాల నీలకాంత్, కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వృద్ధురాలి అదృశ్యం



అడ్డగుట్ట, జూన్ 2(ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట శాస్త్రినగర్‌కు చెందిన జోగు భూదేవి(75) గత నెల 19న ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఆమె రాత్రి వరకు ఇంటికి రాలేదు. వెంటనే కూతురు కొమ్ముల అరుణ తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వృద్ధురాలి కోసం బంధువుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో 2న తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో జోగు భూదేవి మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



అడ్డగుట్ట, జూన్ 2(ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మాధవి తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ మనోహర్ టాకీస్ సమీపంలో గుర్తుతెలియని 60 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. వృద్ధుడి ఆచూకీ తెలిస్తే 8712660209 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



రాష్ట్రావతరణ వేడుకల్లో పాల్గొన్న పీసీసీ కార్యదర్శి ఎస్.రాజేష్ యాదవ్



బేగంపేటలోని శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లో జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ తదితరులు




బేగంపేటలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ టి. మహేశ్వరి



వేడుకల్లో కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్



బోయినపల్లి మార్కెట్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ తదితర సభ్యులు





రాష్ట్రావిర్భావ వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీ



వేడుకల్లో పాల్గొన్న నరసింహన్ కన్నన్



బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్



వేడుకల్లో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి, శ్యామ్ కుమార్, పార్టీ శ్రేణులు

● అన్నానగర్ జంక్షన్ వద్ద జరిగిన వేడుకల్లో పీసీసీ కార్యదర్శి ఎస్.రాజేష్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. మహేష్, అన్నానగర్ మురళి, ఉత్తరయ్య, పి.వెంకటేష్, చింతకాయల వెంకటేష్, అస్గర్, పెద్ద నాగరాజు, జే.పి.బాబు తదితరులు పాల్గొన్నారు

సికింద్రాబాద్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రావిర్భావ దినోత్సవ వేడుకలు లష్కర్‌లో ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని కాలనీలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్, జాయిం ట్ సీఈఓ పల్లవి జోషి, అధికారులు దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పూలమాలలు వేసి పూజలు జరిపారు. బోయినపల్లి మార్కెట్ కమిటీ సభ్యుడు శరత్, సాయిబాబాయాదవ్, ముకేష్‌యాదవ్, వరప్రసాద్, యాదగిరి, కరణ్ సింగ్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం కంటోన్మెంటు బోర్డు 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్, మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ తల్లి ఫొటోకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వార్డు-7 ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల రుక్మయ్య, ఉమేష్, వినోద్, సతీష్ గౌడ్, రాగిణి, సునీత, సురేష్, కమలేష్‌లు పాల్గొన్నారు. అదే విధంగా బొల్లారం బజార్‌లో తెలంగాణ తల్లికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నర్సింహన్ కన్నన్, జీవి బాల్‌రాజ్‌లు పూలమాలలు వేశారు.



బీఆర్‌ఎస్ గ్రేటర్ హైద్రాబాద్ యువజన విభాగం అధ్యక్షుడు ఆలకుంట హరి సోమవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి లాలాపేట్‌లోని లేబర్ అడ్డా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కూరెల్లి నాగరాజు గౌడ్, రాజలింగం, మల్లిఖార్జున్, రాజేష్ వైష్ణవ్, ఎర్ర నాగరాజు, డెంజిల్, నాచారం బలరాం, పరుశురాం, వనజా, శైలజ తదితరులు పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



అడ్డగుట్ట డివిజన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించారు. తుకారాంగేట్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. - (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



అడ్డగుట్ట డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి పలు కూడళ్ల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, లాలాపేట్ కుమార్, పెండెం మనోహర్, రాజు, అమర్, మల్లేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు. - (అడ్డగుట్ట -ఆంధ్రజ్యోతి)



ఆవిర్భావ వేడుకల సందర్భంగా తెలంగాణ విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం లాలాపేట్‌లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



గాంధీ మెడికల్ కాలేజీలో జాతీయ జెండాను కాలేజి ప్రిన్సిపాల్ ఇందిర జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు ప్రొఫెసర్లు పాల్గొన్నారు. - (అడ్డగుట్ట -ఆంధ్రజ్యోతి)

'ఆస్ట్రేలియా మెల్‌బోర్న్'లో ఎమ్మెల్యే తలసాని



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్



హాజరైన ప్రజలు

సికింద్రాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సనత్‌నగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. నాడు తెలంగాణలో చేసిన అభివృద్ధి, రైతులకు మద్దతుగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనాయకుడు తలసాని సాయికిరణ్‌యాదవ్, ఉదయ్‌నరసింహారెడ్డి, సతీష్ పులిపాక, కత్తుల వినోద్, హర్ష, సాయి కృష్ణ, కల్వకుంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఎదుట పార్క్ చేసిన బైక్ చోరీ

బేగంపేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్క్ చేసిన బైక్ చోరీకి గురైంది. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాతాచారీకాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లోని తాతాచారీకాలనీలో నివాసం ఉంటున్న బి. శివ కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. గత నెల 23వ తేదీ రాత్రి తన బైక్‌ను ఇంటి వద్ద పార్క్ చేశాడు. 24వ తేదీ ఉదయం చూడగా బైక్ కనబడలేదు. జూన్ 1వ తేదీన బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లిన బాలిక అదృశ్యం

బేగంపేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లిన బాలిక అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలానగర్ రాజుకాలనీలో నివసిస్తున్న ప్రఫుల్ గిరి కుమార్తె వైష్ణవి (18) ప్రతి రోజూ కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తుంది. ఈనెల 31వ తేదీన కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లి తిరిగి రాలేదు. ఈనెల 1వ తేదీన సనత్‌నగర్ పోలీసులకు ప్రఫుల్ గిరి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

తార్నాక, జూన్ 2(ఆంధ్రజ్యోతి) : వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం లాలాపేట్‌లో పర్యటించిన ఆయన స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు, వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, మంచినీటి సమస్యలను అక్కడే ఉన్న జీహెచ్‌ఎంసీ, విద్యుత్, జలమండలి అధికారులతో చర్చించి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి భారీ వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉందని, ప్రధాన నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలని, మ్యాన్‌హోల్స్ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్, తార్నాక డివిజన్ అధ్యక్షుడు బండారి ఉపేందర్ యాదవ్, నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, రాముపర్మ, వీరన్న, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

బస్తీ సమస్యలపై సమావేశం

అడ్డగుట్ట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ జలమండలి డిపార్ట్‌మెంట్‌లో నిధుల కొరత ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ, జలమండలిలో నిధుల కొరత నెలకొందని అన్నారు. ఎక్కడ చూసినా తాగునీరు, విద్యుత్ ఇతర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బస్తీ సమస్యలు తెలపడానికి వచ్చిన ఫిర్యాదుదారులను ఎక్కువ ఫిర్యాదులు చేయకండి అంటూ బీజేపీ నాయకులు సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ విద్యాసాగర్, జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ సుభాష్‌రావు, జలమండలి ఏఈ స్రవంతి, జీహెచ్‌ఎంసీ, విద్యుత్ అధికారులతో పాటు బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు మేకల సారంగపాణి, మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బీజేపి అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, బీజేపీ సీనియర్ నాయకులు కన్నాబీరాం, హంసరాజు, శివాజీ, ఉదయ్, సాయన్న, అడ్డగుట్ట బీజేపి డివిజన్ ఉపాధ్యక్షురాలు వసంత, శివకుమార్, ప్రభుగుప్త, రాచమల్ల కృష్ణమూర్తి, కళావతి, ప్రేమలత, శ్యామల పాల్గొన్నారు.



జవహర్ రైల్వే కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న భానుక నర్మద

రూ. 13 లక్షలతో సీసీ రోడ్డు పనులు

బోయినపల్లి, జూన్ 2(ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డులో గల జవహర్ రైల్వే కాలనీలో రూ.13 లక్షల కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద పాల్గొని పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కాలనీకి సంబంధించి రోడ్లు, డ్రైనేజీ, బోర్‌వెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి హాల్ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక కాలనీవాసులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు భానుక మల్లిఖార్జున్, కాలనీ సభ్యులు జెఆర్‌సి మెహెర్ ప్రసాద్, జగన్నాథం, సుధాకర్ రెడ్డి, బి. మహేష్, సీతాంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.